బాధిత కుటుంబాన్ని పరామర్శ

మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యే

పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పాన్‌గల్, ఏప్రిల్ 30 : మండలంలోని మాందా పుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పుచ్చల పరమేశ్వర్‌రెడ్డి సతీమణి పుచ్చల పద్మమ్మ(65) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి,రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం జరిగిన పుచ్చల పద్మమ్మ అంతిమయాత్రలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. వారి వెంట మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, వెంకటయ్య నాయుడు, గోపాల్‌రెడ్డి, జ్యోతినందన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి ఉన్నారు.

డయల్ 100కు వెంటనే స్పందించాలి

రికార్డులు తనిఖీ చేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

- **గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు**

వడ్డేపల్లి, ఏప్రిల్ 30 : అత్యవసర పరిస్థితుల్లో విని యోగించే డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎస్పీ శ్రీనివాసరావు ఎస్సైకి సూచించారు. మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు లాకప్‌రూం, రిసెప్షన్, సీసీ కెమెరాలు, బీట్ డ్యూటీ బుక్స్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని, తరచూ గ్రామాలను సందర్శించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ మొగులయ్య, సీఐ టాటా బాబు, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 30 : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్‌అధికారులు తమ శేషజీవితాన్ని కుటుంబ సభ్యులతో పాటు వారి స్నేహితులతో ఆనందంగా గడపాలని ఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. నేడు ఉద్యోగవిరమణ పొందుతున్న ఉండవల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్నసుబ్బారెడ్డి దంపతులను ఎస్పీ తన చాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీస్ శాఖలో సుదీర్ఘంగా విధులు పూర్తి చేసుకొని ఉద్యోగ విరమణ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ మొంగిలయ్య, ఏవో సతీశ్‌కుమార్, అలంపూర్ సీఐ రవి బాబు, ఉండవల్లి ఎస్సై మహేశ్, డీసీఆర్బీ ఎస్సై షుకూర్ ఉన్నారు.

తాగునీరు, పారిశుధ్యంపై దృష్టిపెట్టాలి

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

- **అదనపు కలెక్టర్ నర్సింగరావు**

గద్వాల, ఏప్రిల్ 30 : గ్రామాల్లో తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి తాగునీరు, పారిశుధ్య కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు.. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ మల విసర్జన పూర్తిగా నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిగ్రామంలో నీటినాణ్యత క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైనా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, దవాఖానలు ఇతర ప్రభుత్వ భవనాల్లో రూఫ్ టాప్ హార్వేస్టింగ్ ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలన్నారు. సమావేశంలో అధికారులు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాసరావు, సంధ్య కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జిగా స్వర్ణమల్లిక

స్వర్ణమల్లిక

గట్టు, ఏప్రిల్ 30 : విద్యా, ఉద్యోగ అవకాశాల్లో గట్టు మండలం దూసుకుపోతోంది. అక్షరాస్యత, విద్యాభివృద్ధిలో గట్టు వెనుకబడలేదు. గట్టు మండలవాసులు. తాజాగా బుధవారం వెలువడిన జూనియర్ సివిల్ జడ్జి నియామక ఫలితాల్లో రాష్ట్రవ్యాప్తంగా 44మంది ఎంపికకాగా గట్టుకు చెందిన స్వర్ణమల్లిక ఒకరు కావడం విశేషం. న్యాయవాది సురేశ్, రజితల కూతురు స్వర్ణమల్లిక ఒకటి నుంచి పదోతరగతి వరకు గద్వాలలోని సత్యసాయి విద్యానిలయంలో, ఇంటర్ హైదరాబాద్‌లో, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించింది. తన కూతురు జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం సంతోషాన్ని కలుగచేస్తోందనితండ్రి, న్యాయవాది సురేశ్ స్పష్టం చేశారు.

వనపర్తి జిల్లా వ్యాప్తంగా 89.21 శాతం ఉత్తీర్ణత

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30: ఎస్ఎస్సీ బోర్డు విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో వనపర్తి జిల్లావ్యాప్తంగా 89.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పరీక్షల విభాగాధిపతి గణేశ్‌కుమార్ తెలిపారు. మొత్తం విద్యార్థులు 6,842 గానూ 6,104 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో బాలురు 3,415 మందికి 2,982 మంది పాసవ్వగా 87.32 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికల విభాగంలో 3427 మందికి 3,122 మంది పాసవ్వగా 91.10శాతం ఉత్తీర్ణులవ్వగా బాలికలదే పైచేయి నిలిచింది. గతఏడాది 86.09 శాతం సాధించగా ఈ ఏడాది 89.02శాతం ఉత్తీర్ణత సాధించారు. గత ఏడాది కన్నా 2.3 శాతం అధికంగా ఉత్తీర్ణుల య్యారు.

జూన్2నుంచి ఆగస్టు 15 వరకు రెవెన్యూ సదస్సులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : జూన్ 2 నుంచి ఆగస్టు 15 వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. బుధవారం జిల్లాలో పర్యటించి భూ భారతి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన హాజరై మాట్లాడుతూ.. 18 రాష్ట్రాల్లో పర్యటించి అక్కడ ఉన్న చట్టాలను అధ్యయనం చేసి 14 నెలలు భూ భారతి చట్టాన్ని రూపొందించి ఏప్రిల్14న ప్రారంభించడం జరిగిందని చట్టంలోని అంశాలను వివరించారు. రాష్ట్రంలో నాలుగు మండలాలను పైలట్ మండలాలుగా ఎంచుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల వద్దకే వెళ్లి అధికారులు సమస్యలు పరిష్కరించేలా చట్టాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్రప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, కలెక్టర్ ఆదర్శ్‌సురభి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివా సేనారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఒబెదుల్లా కొత్వాల్, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్ సాగర్, రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యం తదితరులు ఉన్నారు.

జోగుళాంబ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి

- **గద్వాల కలెక్టర్ సంతోష్**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 30 : జోగుళాంబ ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో పాటు అన్ని అంశాలకు సంబంధించి అంచనాలు సిద్ధం చేసి వాటిని కార్యరూపంలోకి తేవాలని కలెక్టర్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆలయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పర్యవేక్షణ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అర్కిటెక్ శ్రీలేఖ, అభివృద్ధిపై పలు డిజైన్‌లు ప్రతిపాదనలు ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాల తోపాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. బస్‌స్టాప్ ప్రజెంటేషన్‌లో చూపిన డిజైన్ ప్రకారమే నిర్మాణం అంచనాల ఖర్చుతో అమలు చేయాలన్నారు.

సంగమేశ్వర ఆలయంలో పచ్చదనం పెంపుదలకు అవసరమైనా చర్యలు తీసుకోవాలని పేరావస్తు శాఖకు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,ఆర్డీవో శ్రీనివాస్‌రావు, అర్కిటెక్ అధికారులు సూర్యనారాయణ, రోహిణిపొండే, నాగలక్ష్మి, ఈవో పురేందర్ అధికారులు చంద్రశేఖర్‌రావు, తిరుపతిరావు, ప్రగతి తదితరులు పాల్గొన్నారు.

గద్వాల 'పది' మెరుగైనా ఫలితాలు

గద్వాల, ఏప్రిల్ 30 : పదోతరగతి పరీక్షల్లో 91.74శాతం ఉత్తీర్ణతతో జోగుళాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 26వ స్థానాన్ని సాధించినట్లు కలెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2024-25 విద్యాసంవత్సరానికి పదోతరగతి ఫలితాల్లో మంచి ఫలితాలు సాధించిందన్నారు. గత ఏడాది 81.38శాతం ఉన్న ఉత్తీర్ణత శాతం ఈ సంవత్సరం 91.74శాతానికి పెరిగి ఏకంగా 10.36శాతం పెరుగుదల నమోదైందని తెలిపారు. జిల్లాలో మొత్తం 7,569 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 3,759 మంది బాలురు, 3,180 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. బాలురలో 89.40శాతం, బాలికల్లో 93.96శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనదని తెలిపారు. విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో పాఠశాలల పర్యవేక్షణ, ప్రధానోపాధ్యాయులతో సమీక్ష, మౌలిక వసతులు, హాజరు శాతం పెంపు చర్యలు తీసుకున్నామన్నారు. గత సంవత్సరం 32వ స్థానంలో ఉన్న గద్వాల జిల్లా ఈ సంవత్సరం 26వ స్థానానికి చేరడం ఒకమంచి అభివృద్ధి సూచికంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పదిలో విజయం సాధించిన విద్యార్థులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు.

అంగన్‌వాడీ టీచర్లకు సన్మానం

పాన్‌గల్, ఏప్రిల్ 30 : మండలంలోని చాకల్‌పల్లి, నర్సింగాయపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్లు పద్మావతి, అనసూయలు బుధవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారికి శాలువ, పూలమాలవేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ.. 65ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పదవీవిరమణ తప్పదని తెలిపారు. కార్యక్రమంలో హజీరాబేగం, వసంత పాల్గొన్నారు.

ఇండ్ల అవకతవకలపై ఫిర్యాదు చేస్తాం

అమరచింత, ఏప్రిల్ 30 : మున్సిపాలిటీ పరిధిలోని పదివార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిన అవకతవకలపై సర్వే చేపట్టిన అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో పాటు కలెక్టర్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు మేర్వ రాజు, పట్టణ అధ్యక్షుడు భాస్కర్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. త్వరితగతిన విచారణ చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..

మల్దకల్, ఏప్రిల్ 30 : మండలంలోని మద్దెలబండ, ఎల్కూర్, కుర్తిరావులు చెర్వు గ్రామాల్లో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంపీవో రాజశేఖర్‌లు కలిసి బుధవారం ఇందిరమ్మ ఇండ్ల పరిశీలించారు. మద్దెలబండలో ఇందిరమ్మ ఇండ్ల 22మంజూరి, కుర్తిరావుచెర్వు గ్రామంలో 17 ఇండ్లు మంజూరయ్యాయి. ఆయన వెంట కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తాం..

అయిజ రూరల్, ఏప్రిల్ 30 : మండలంలోని బింగిదొడ్డి గ్రామంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు రాజకీయ పార్టీలు కుల సంఘాలకు అతీతంగా గ్రామస్తులు ఏకమై అమోదం తెలిపారు. బుధవారం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఎమ్మార్పీఎస్ నాయకులతో బాటు వివిధ రాజకీయ పార్టీల నేతలు, గ్రామస్తులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షుడు రాజు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రాజు,భీమన్న, గ్రామస్తులు శివప్ప, అల్లం వెంకటేశ్, చిన్నరాముడు, నర్సింహులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఇద్దరు రిమాండ్

గోపాల్‌పేట, ఏప్రిల్ 30 : చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులు రిమాండ్ అయ్యారు. ఎస్సై నరేశ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చాకలిపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డికి చెందిన వ్యవసాయ మోటార్ ఈనెల 27న గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వాహనాల తనిఖీలో గోపాల్‌పేటకు చెందిన శివుడు, మండ్ల జనార్దన్ మోటార్ తీసుకొని వనపర్తికి వెళ్తుండగా వారిని పోలీసులు పట్టుకొని విచారించారు. చాకలిపల్లికి చెందిన లక్ష్మారెడ్డికి చెందిందిగా గుర్తించారు. ఇదే కాకుండా అదే గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి, చెందిన మోటార్‌ను చోరీచేశామని ఒప్పుకున్నారు. బైకును స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తిపై పోక్సో కేసునమోదు

రేవల్లి, ఏప్రిల్ 30 : ఓ వ్యక్తిపై పోక్సో కేసు నమోదైన ఘటన చోటు చేసుకున్నది. ఎస్సై రజిత వివరాలు ప్రకారం.. మండలానికి చెందిన ఓ మైనర్ బాలికను పెద్దకొత్తపల్లికి చెందిన శివ అనేవ్యక్తి ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మించారు. మంగళవారం రాత్రి వాడుకొని ఊరిబయట వదిలేసి వెళ్లాడు. బాలి తల్లి ఫిర్యాదుమేరకు శివపై పోక్సో కేసున మోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించాలి

- **మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తున్న మంత్రులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొను గోలు చేసి మిల్లులకు ఎప్పటికప్పుడు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. యాసంగిలో రైతులు పండించిన ధాన్యం సేకరణపై కలెక్టర్లు, అదనపుకలెక్టర్లతో బుధవారం మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా నిబంధనలకు అనుగుణంగా తేమ వచ్చిన వెంటనే ధాన్యం తూకం చేయించి కొనుగోలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి మాట్లాడుతూ.. జిల్లాలో గత రబీ సీజన్‌లో 90వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తే ఈసారి యాసంగిలో 3లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లాలో 179 రైస్‌బిల్లులు ఉన్నప్పటికి గత సీజన్లలో మిల్లులు సకాలంలో సీఎంఆర్ ఇవ్వనందున వందకు పైగా మిల్లలను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టామన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల ధాన్యం నుంచి తరుగు తీయవద్దని ఎక్కడైనా తరుగు తీస్తున్నట్లయితే చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, జిల్లా పౌర సరఫరాల అధికారి విశ్వనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్‌సింగ్, సివిల్ సప్లై డీఎం జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : జిల్లాలో బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి రూ.193కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ విద్యార్థుల వసతి గృహాన్ని, క్వార్టర్ భవనాలకు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంపై ప్రదర్శన నిర్వహించారు. రేవల్లి, శ్రీరంగాపురం, ఏదుల తాసీల్దార్ కార్యాలయాల భవనాలకు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎంపీ మల్లు రవి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, డీసీసీబీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రమణ్యం పాల్గొన్నారు.

కొనుగోళ్లలో సమస్యలను పరిష్కరించాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : నియోజకవర్గ పరిధిలోని ధాన్యం కొను గోలు కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అధికారులతో ఆయనప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, అదనపు కలెక్టర్, సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తాం

- **నర్సింగ్ కాలేజి విద్యార్థులు**

కలెక్టర్ ఛాంబర్ బయట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

గద్వాల అర్బన్, ఏప్రిల్ 30 : నిన్న జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందిన మహేశ్వరి, మనీషాశ్రీ వారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సింగ్ కాలేజి విద్యార్థులు బుధవారం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్ బయట నిరసనవ్యక్తం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు మాట్లాడుతూ తమ స్నేహితులు మహేశ్వరి, మనీషా శ్రీ నేడు మా మధ్యలో లేక పోవడాని తాము జీర్ణించుకోలేపోతున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి తప్పు చేయకుండానే బొలేరో వాహన డ్రైవర్ నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా తమ స్నేహితుల ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
-బీఆర్ఎస్ నాయకుడు కుర్వ పల్లయ్య

గద్వాల అర్బన్, ఏప్రిల్ 30 : బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన విద్యార్థినుల మృతికి విచారం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌మీట్ నిర్వహించి.. మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థినులకు టుంబాలకు ప్రభుత్వం తక్షణమే స్పందించి రూ.50లక్షల ఎక్స్‌గ్రెషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు సరైన వసతులు కల్పించలేక పోవం వలన విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థినులకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించి ఉంటే నేడు ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. మృతిచెందిన విద్యార్థినుల కుటుంబాలలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు వీరేశ్, తులసి గౌడ్, మాధవ్ తదితరులు ఉన్నారు.

బాధితురాలకి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

గ్రామాల అభివృద్ధే ముఖ్యం

-అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

అలంపుర్ చౌరస్తా, ఏప్రిల్ 30 : నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే ముఖ్యమని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించే విధంగా తాను నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తున్నానని తెలిపారు. అనంతరం అయిజ మండలంలోని మేడికొండ గ్రామానికి చెందిన స్వప్నకి సీఎంఆర్ఎఫ్ కింద రూ.15 వేల చెక్కును అందజేపినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్‌రెడ్డి, రఘురెడ్డి, గోపాల్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మబంధువు అంబేద్కర్:ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, ఏప్రిల్ 30 : రాజ్యంగాన్ని రచించి హక్కును కల్పించిన మహాను భావుడు అంబేద్కర్ అని ఎమ్మెల్యే శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తూంపల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మహేశ్వర్‌రెడ్డి లక్ష్మీకాంతరెడ్డి, మాజీజెడ్పీటీసీ బాలకిష్టయ్య, శ్రీనివాసులు, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు పరమేశ్ పాల్గొన్నారు.

ఘనంగా మహాకవి శ్రీశ్రీ జయంతి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 30 : అభ్యుదయ కవితా వైతాళికుడు, విప్లవ కవిత చోదకుడు, తెలుగు సాహిత్య గవాక్షం శ్రీరంగం శ్రీనివాసులు జయంతిని బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మహనీయుల స్ఫూర్తి వేదిక నేతలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజావాగ్గేయకారుడు రాజరాంప్రకాశ్, గిరిరాజాచారి, దేవన్ననాయుడు, వెంకటేశ్, ఎర్రం భాస్కర్, బక్కన్న, మురళి, నరసింహా, వెంకటస్వామి, రాంబాబు, రమేశ్ తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రానించాలి

పెద్దమందడి, ఏప్రిల్ 30 : యువకులు చదువుతో పాటు క్రీడల్లో రానించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మనిగిల్ల గ్రామంలో గ్రామదేవత పెద్దమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు సరితా తిరుపతిరెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్, నరసింహారెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

అమరచింత, ఏప్రిల్ 30 : అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని సీపీఎం నాయకులు అజయ్, శ్యాంసుందర్ డిమాండ్ చేశారు. గురువారం నాలుగు, ఐదువార్డులో కమిషనర్ రవి బాబు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జాబితాను పరిశీలన ప్రత్యక్షంగా పరిశీలించారు. బేస్‌మెంట్ నిర్మాణం చేపట్టిన వారి పేర్లు ఎంపిక జాబితాలో తొలగించడం తేల్చిచెప్పడంతో సీపీఎం నాయకులు అధికారులతో వాగ్వాదం పెట్టుకున్నారు. ఇప్పటికైన అధికారులు అర్హులకు ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.

అందరూ సమానులే

గట్టు, ఏప్రిల్ 30 : సమాజంలో అందరూ సమానులేనని, ఎక్కడా కూడా వ్యత్యాసాలు చూపొద్దని తాసీల్దార్ ఎండీ సలీముద్దీన్ అన్నారు. మండలంలోని సల్కాపురంలో పౌర హక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. అంటరానితనాన్ని కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ గ్రామంలో కూడ హోటళ్లలో రెండు గ్లాసుల విధానం కనబడ కూడదని చెప్పారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ తైబజార్ రూ